BOOK POST- PRINTED MATTER

Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 15 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 ఏప్రిల్ 1-15 | పేజీలు : 8 | వెల : 5/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




విశ్వవ్యాప్తంగా నేడున్న ఆధ్యాత్మిక గ్రంథాలలో ప్రత్యేక స్థానంలో పరిశుద్ధ గ్రంథముగా క్రైస్తవులు నిత్యము చదువు బైబిలు పరిగణింపబడుతుందనటంలో ఎటువంటి సందేహము లేదు. బైబిలుకు గల ఎన్నో ఆధిక్యతలు తెలుసుకుంటున్న కొలదీ తెలుస్తూనే ఉంటాయి. అత్యధికంగా ప్రపంచ భాషలలో ముద్రింపబడిన గ్రంథంగా బైబిలు గుర్తింపబడింది. బైబిలే ఎందుకు పరిశుద్ధ గ్రంథముగా మానవులకియ్యబడిందని ఆలోచిస్తే అది అసామాన్యమైన విషయంగానే కనపడ్తుంది. క్రైస్తవులైతే దాన్ని దైవసంకల్పంగా భావిస్తారు. ఇంతకూ క్రైస్తవులమైన మన దగ్గర బైబిలు రూపంలో ఉన్న పుస్తకం పరిశుద్ధమైనదా లేక అందున్న దేవుడు, ఆయన వాక్యం పరిశుద్ధమైనవా? అని ఆలోచిస్తే పుస్తకం ఎటువంటి పరిస్థితులలోను పరిశుద్ధమైనది కాదు సుమా ! అందున్న దేవుడును ఆయన కుమారుడు వెరసి మన ప్రభువైన యేసుక్రీస్తు (వాక్యం) మాత్రమే పరిశుద్ధులుగా మనం భావించాలి. ఇక్కడే ఒక విమర్శ సర్వసాధారణంగా మనకు వినబడుతుంది. దేవుడు పరిశుద్ధుడంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు గాని, ఈ విషయంలో యేసుక్రీస్తుని అనేకమంది అనేక రకాలుగా విబేధించుట మనం వింటుంటాం, చూస్తుంటాం. యేసుక్రీస్తుని ఎలా పరిశుద్ధునిగా చెప్పగలం అని బైబిలు (చరిత్రలో ఆధారాలు గల గ్రంథం) ను పరిశీలిస్తే... ఆయన పుట్టుటలో పరిశుద్ధత, తల్లిదండ్రులకు లోబడి జీవించు విధానంలో పరిశుద్ధత కనపడ్తుంది. యవ్వన ప్రాయంలో కూడా దైవచిత్తాన్ని నెరవేర్చుటలో ఆయన అనుక్షణం తపించే విధానంలో ఎవ్వరూ ప్రశ్నించలేని పరిశుద్ధత.

2లో...



## ఈ నెల 19 నుండి 'ప్రజాపథం'

ప్రజాపథం కార్యక్రమం ఈ నెల 19 నుండి అమలు పరిచేందుకు నడుంబిగించారు ముఖ్యమంత్రి రోశయ్య. ఈ కార్యక్రమం సమస్యలు సత్వరపరిష్కారం కోసమేనని ఆయన అన్నారు. కార్యక్రమానికి అవసరమైన నిధులకు కొరతేమీ లేదన్నారు. సంబంధిత అధికారులకు ఈ విషయమై తగు సూచనలిచ్చారు.

## బెల్ట్ షాప్‌లతో బ్రతుకులు ఛిద్రం : చిరంజీవి



రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిగినంతగా మరే విక్రయాలు జరగట్లేదని ప్రరాపా అధినేత చిరంజీవి అన్నారు. ఈ విషయమై రాష్ట్ర గవర్నర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. మద్యం విక్రయాలను ప్రధాన ఆదాయ వనరుగా రాష్ట్ర ప్రభుత్వం చూడరాదన్నారు. మద్యం విక్రయాలు అధికమౌతున్న కొలది గ్రామీణ జీవనంతో బాటు పట్టణాల్లోను అనేక విధాలా ప్రజల జీవన స్థితిగతుల్ని అధోగతి పట్టిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.అందువల్ల బెల్టు షాపుల విక్రయాలు ఆపాలని అందుకు తగిన చర్యలు చేపట్టేటట్లు చూడాలని రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌కు తెలియజేసామన్నారు చిరంజీవి. లోక్ సత్తాపార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ మద్యం పంచకుండా ప్రధాన పార్టీలు ఎలక్షన్లో పాల్గోలేదని చెప్పారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి నిర్ణయమెలా ఉంటుందో వేచి చూడాల్సిందే!


## ఓదార్పు యాత్రలో వైయస్ జగన్



దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అకాల మరణం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అనేకులు మరణించారని గణాంకాలు చెప్తున్నాయి. దీనిపై ఒక్కో నాయకుడు ఒక్కోలా స్పందించినా.... అత్యధిక శాతం మరణాలు వైయస్ ఇకలేరన్న నిజాన్ని జీర్ణించుకోలేక జరిగినవేనన్నది మాత్రం నిజం. తన తండ్రి మరణాంతరం చనిపోయిన అనేక కుటుంబాలను ఆదరించేందుకు జగన్ రాష్ట్రంలో విస్తారంగా అలుపెరగక పయనిస్తున్నారు. ఆ పయణంలో భాగంగా వైయస్ విగ్రహాలను అనేక చోట్ల ఆవిష్కరించారు. కుంటుంబాలను పలకరిస్తూ నేనున్నానని భరోసానిస్తున్నారు. తెలంగాణ ప్రాంతమైన ఖమ్మంలో కొంత అపశ్రుతి దొర్లినా తన యాత్రను విజయవంతంగా సాగిస్తున్నారు. (మమ్మీ డాడీ కల్చర్‌లో కొట్టుకుపోతున్న ఈ రోజుల్లో...... దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డిని అప్పుడూ, ఇప్పుడూ తన పలుకుల్లో 'నాన్న' అని సంబోధిస్తూ పలకడం వైయస్ జగన్‌లోనే చూడగలిగాం. ఇది అనేకమంది తెలుగు భాషాభిమానులకు ఆహ్లాదాన్ని కలిగించింది. తెలుగుకు ప్రాచీన హోదాను గూర్చి మాట్లాడే వారందరూ తెలుగు పదాలను వాడాలి. ఈ విషయం లో వైయస్ జగన్ ఎందరికో మాదిరి అని చెప్పే తెలుగు భాషాభిమానులకూ కొదవలేదు.)




★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటి పేజీ తరువాయి..)*


తన మూడున్నర సంవత్సరాల దేవుని రాజ్య స్థాపనా సువార్త ప్రకటనలో ఎటువంటి ప్రలోభాలకు, మారణకాండలకు, యుద్ధాలకు , శరీరేచ్ఛలకు లోనుకానటువంటి పరిశుద్ధత. ఈ విషయాల్లో విమర్శకుల, మన జీవితాలెలా ఉంటున్నాయో ఒకసారి పరీక్షించుకొనుట సమంజసం. మానవుల పాపాలను కడిగివేయుటకు తన స్వరక్తాన్ని శిలువలో చిందించుటలోనూ, తద్వారా దైవ సంకల్పాన్ని ఇష్టంగా నెరవేర్చుటలోనూ తేటగా అగుపడే పరిశుద్ధత ఆయనకే సొంతం. శిలువ యాగంలో విపత్కర పరిస్థితులలో కూడా ఒక తల్లికి బిడ్డగా ఆయన తన తల్లిని శిష్యునికి అప్పగించుటలో చూపిన మానవోత్కృష్టమైన పరిశుద్ధత ఆయనది. అటువంటి పరిస్థితులు లోకంలో ఎవరికైనా ఎదురైతే ఏం చేస్తారు? ఆయనలా చేయగలరా? ఆలోచించండి! నేడు మనమెలాంటి జీవితం గడుపుతున్నాం. మన తల్లిదండ్రులెక్కడున్నారు. ఆ శిలువలో ఇష్టంగా తన ప్రాణం మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు పెట్టినప్పుడు కూడా ఆయన గూర్చి " లేఖనం నెరవేర్చునట్లు" అని వ్రాయబడింది.శిలువపై నిస్సహాయస్థితిలో (దేవుడు చెయ్యి విడువగా) కూడా లేఖనాలను గుర్తించుకొనే విధానం అందరికి మార్గదర్శకం. లేఖనాల ను నెరవేర్చు అట్టి విధానం మానవులకు అసాధ్యమనిపించక మానదు. అయినా ప్రయత్నిస్తే సఫలీకృతులగుటకు అవకాశముంటుంది. నిస్వార్థంతో ఆ విధంగా మనము చేస్తే దేవుడే మనకు సహాయకుడై మనచే అట్టి కార్యాలను చేయించగలరు అని నమ్ముటయే విశ్వాసం. ప్రభువైన యేసుక్రీస్తు శిలువపై ఉన్నప్పటి పరిస్థితుల్లో ఇప్పుడు ఎవరైనా ఉన్నారా? లేరనే చెప్పొచ్చు.

*(మిగతా భాగం వచ్చే సంచికలో...)*


## MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)

**(A Theological Institute of Vision Natives)**

***Affiliated to Senate of Serampore College (SSC)***



(Batch of 2009-2010)

**Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives.* MCT trains nationals, as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.**

**COURSES OFFERED**

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | SSC Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | SSC Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | MCT Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | MCT Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of :

**Master's College of Theology**
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; e- mail : mctvizag@sify.com


## *టూకీగా.....*

❑ *మన రాష్ట్రంలో సెల్‌ఫోన్‌లు ఉన్నవారు కేవలం 30 శాతం మందే. అదే సింగపూర్‌లో నైతే నూటికి నూరు శాతం...ట!*



❑ *సమాచార హక్కు చట్టం పరిధిలోకే స్టాక్ ఎక్స్ఛేంజీలు : ఢిల్లీ హైకోర్టు*

❑ *రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఊహాగానాలకు, ఆశావహుల ప్రయత్నాలకు బ్రేక్ పడినట్లే.*

❑ *రాజమండ్రి, విజయవాడల మధ్య ఉన్న జాతీయ రహదారి ఆరు లైన్లుగా విస్తరిస్తున్నారు. ఈ రెండు పట్టణాలమధ్య టోల్ ప్లాజాలు మూడున్నాయి. విస్తరణ అనంతరం మరో రెండు టోల్ ప్లాజాలు వచ్చేందుకు అవకాశం ఉంది.*


యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

**ALL WALL & FLOOR TILES**

SANITARY WARE



*#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16*

**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**

**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

**ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116**

*Syam Thota (TSR)* యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

**BODWIN COMPLEX, SHOP NO. : 6**
**D.NO. : 25-8-270, NEAR READING ROOM,**
**VISAKHAPATNAM -530 001**

**Phone : 0891-6588102, Mobile : 8019465576**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి:4 సంచిక:15 1-15 ఏప్రిల్ 2010

★ ★ ★

# నీతులు ఎవరికి?!

లోకంలో మనమనేక సార్లు నీతులు చెప్పేవారిని చూస్తుంటాం. ఒక్కోసారి మనమూ చెప్తుంటాం. నీతులు చెప్పుటన్నది పాస్టర్లకు, మాబోటి పత్రికాధిపతులకూ తప్పనిదే! ఎవరైనా నీతులు ఎదుటివారికి చెప్పాల్సిన సమయంలో చెప్పాల్సిందే గాని అలా చెప్పే నీతిని చెప్పేవారెంత మట్టుకు ఆచరిస్తున్నారన్నదే ప్రాముఖ్యం. తాము ఆచరించలేని, ఆచరింపశక్యం కాని నీతిని ఎదుటివారికి చెప్పే వారు 'వేషధారులు'. అట్టి వారు వారి వేషధారణతో, తీయని మాటలతో సమాజాన్ని కొన్నాళ్లే మోసగించగలరు. ఏదోనాడు వారి బ్రతుకు బట్టబయలు కాక మానదు. ఇప్పటికే అలా బయల్పడి సమాజానికి మొఖం చూపించలేని వారు మనకెందరో తారస పడుతుంటారు. ఇంకొందరైతే తమ బ్రతుకులు సమాజంలో ఛీదరించబడినా, ఎరిగిన వారందరితోనూ ఛీత్కారాలు పొందుతున్నా తగుదునమ్మా అంటూ ఎటువంటి సిగ్గూ, లజ్జా లేకుండా తిరిగుతుంటారు. తమ బ్రతుకులు మోసపూరితమైనవైనా, వ్యక్తిగత, కుటుంబసాక్ష్యాలు అసలే లేకున్నా దేవుని సేవకులమంటూ చెప్పుకుంటారు. అలాంటి వారు ఈ మధ్య కాలంలో ఎక్కువౌతున్నారని వినికిడి. క్రైస్తవేతరుల్లో అలాంటివారుంటే వారిని అసహ్యించుకుంటూ సమాజాన్నుండి వెలివేస్తుండుట అనేక సార్లు చూస్తుంటాం లేక వింటుంటాం. మరి క్రైస్తవులమని చెప్పుకుంటూ తిరుగుతున్న అట్టి వారిని ఏం చేయాలి? ఆలోచించండి! అట్టివారు అసలు క్రైస్తవులే కాదు. క్రైస్తవులన్పించుకొంటున్నవారని గ్రహించాలి. ప్రతి దినం బైబిలు చదువుతామంటూ, బోధకులమంటూ అటువంటి బ్రతుకులు బ్రతికేవారిని ఏమనాలి? వారు బైబిలు చదువుట, నీతి బోధలు భోదించుట ఎవరికోసం? వారి జీవితాలనే ప్రభావితం చేయలేని వారి నోటి మాటలు, వారి చేవ్రాతలు ఎవరిని బాగు చేస్తాయి? క్రైస్తవులకు మరికఠిన తీర్పు కదా?! ఆలోచించాలి. దేవుని ఉగ్రత అట్టి వారిపై కుమ్మరించబడి తమ బ్రతుకులను, కుటుంబ సాక్ష్యాలను నాశనం చేసుకుంటున్నారు. అట్టివారు అంతకంతకు చెడిపోతూ యదార్ధంగా సేవచేస్తున్న వారిపై నిందలేస్తూ మరింత దేవుని ఉగ్రతను సమకూర్చుకుంటున్నారు. దేవుడు వారికి నొప్పి కల్గిస్తున్ననూ గ్రహింపకున్నారు. నాశనమే అట్టి వారికి తగును. అందుకోసమే వారి ప్రయాస అన్నట్లు వారి జీవితాలు నిర్వీర్యంగా ఈ లోకంలో గడుస్తుంటాయి. కాబట్టి అట్టివారిని మీరు సులువుగానే పోల్చగలరు. మీకు ఎదురైతే జాగ్రత్త సుమా! మీ కుటుంబసాక్ష్యమేంటని ప్రశ్నించండి!!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్ధించుడి"

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి: 9490266640, 9346960601.


**'దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం'** శీర్షిక మే నెలనుండి ఇవ్వబడుతుంది.

# 'దేవుని' సేవ విస్తరించాలి... 'లోకంలో' మనం తగ్గాలి.... మొదటి స్థితి గుర్తుండాలి!



పాస్టర్ నల్లా సామ్యూల్

ఉత్తరాంధ్ర జిల్లాలో మొదలైన సేవ అంతకంతకు విస్తరిస్తుందని అందుకు ప్రభువు అనేక విధాల తనకు తోడై నడిపిస్తున్నారని పాస్టర్ నల్లా సామ్యూల్ తన అభిప్రాయాలను క్రైస్తవనాడుతో పంచుకున్నారు. పాస్టర్ నల్లా సామ్యూల్ ఆధ్వర్యంలో జరిగిన కాపర్ల సదస్సును గూర్చి గత నవంబరు క్రైస్తవనాడు పేపరు ద్వారా పాఠకులకు సుపరిచితమే. ఆయన గతనెల జరిగించిన సదస్సులను గూర్చి క్రైస్తవనాడుకు చెప్తూ.... విజయనగరం సిమ్స్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో కాపర్ల సదస్సు జరిపించామన్నారు. తన పరిచర్యల ద్వారా ఆయా కాపర్లను బలపరుస్తూ సేవను విస్తరించాలన్న దృకపథం కలిగి యున్నానన్నారు. అందుకోసమే ఈ సదస్సులు జరుపుతున్నానన్నారు. విజయనగరం జిల్లాలో నున్న గరివిడి నందు కూడా సదస్సు జరిపానన్నారు. విశాఖలో స్థానిక చర్చిలో కూడా కాపర్లను బలపరిచే విధంగా సదస్సును జరిపారని చెప్పారు. ఈ పరిచర్యలు అంతటా విస్తరించాలని తనేంతో కోరుకుంటున్నానన్నారు. సేవకులకో మాట చెప్తూ.... దేవుని సేవ లోకంలో మన వలన బహుగా విస్తరించాలి. సేవ దినదినం ప్రవర్ధమానమై వర్ధిల్లాలి. అలా జరగాలంటే 'లోకంలో' మన బ్రతుకులోనున్న అనేక హెచ్చింపులు, ఆడంభరాలు అంతకంతకు తగ్గాలి. దేవుడు లోకంలో మనల్ని ఎంతగా హెచ్చించినా, ఎన్ని దేశాలు త్రిప్పినా మన మొదటి స్థితిని మరువరాదని ఉద్ఘాటించారు. మొదట ఉన్న స్నేహితులను, పరిస్థితులను, సేవలో అనుభవించిన కష్టనష్టాలను, సంతోషానందాలను గుర్తుంచుకోవాలన్నానన్నారు. అలా ఉన్నప్పుడే దేవుడు మనయందు, మనం చేస్తున్న ఆయన సేవయందు బహుగా ఆనందించగలరని చెప్పారు. తద్వారానే మనకు ఆశీర్వాదాలను దేవుడు ఇస్తారని చెప్పారు. తాను ఈ విషయంలో ఒకప్పుడెలా ఉన్నానో ఇప్పుడూ అలానే ఉన్నానన్నారు. ఇంకో 15 ఏళ్ల తరువాత ప్రభువు చిత్తమై మనం కలిస్తే 'లోకంలో' తానిలాగే మీకు కన్పిస్తానని క్రైస్తవనాడు ఎడిటర్ కనకరాజుతో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు పాస్టర్ నల్లా సామ్యూల్. అలాగే రాబోయే రోజుల్లో దేవుడు తన పరిచర్యను విస్తరిస్తున్న కొలది దేవునిలో ఒదిగి ఉంటానన్నారు.'లోకంలో' అంతకంతకు తగ్గించుకొనుటకే ప్రాధాన్యత నిస్తాన్నానన్నారు.



విజయనగరం సిమ్స్‌చర్చి లో....



విజయనగరం జిల్లా గరివిడిలో



వైజాగ్‌లో

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.


★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

Nanajee CELL : 9885606097
NEW 0866-6626649
COLOURS
DIGITAL SIGNS
Flex Banners Front light flex Back light flex Vinyl Publicity boards
Specialist in
Publicity Balloons Funny Costumer Inflatables
27-18-92, Ganesh Complex, 1st Floor, Congress Office Road, Near Hotel Nataraj Complex,
Governorpet, Vijayawada- 520002. E-Mail : nanaji_ads@Yahoo.co.in

# WHAT IS THE LAW?

*(Galatians 3:25)*



Part of the Jewish law included those laws found in the Old Testament. When Paul says that non-Jews (Gentiles) are no longer bound by these laws, he is not saying that the Old Testament laws do not apply to us today. He is saying that certain types of laws may not apply to us. In the Old Testament there were three categories of laws.

***Ceremonial law :*** This kind of law relates specifically to Israel's worship (see, for example, Leviticus 1:1-13). Its primary purpose was to point forward to Jesus Christ. Therefore, these laws were not longer necessary of WHAT IS THE LAW? /Galatians 3:25

ter Jesus, death and resurrection. While we are no longer bound by ceremonial laws, the principles behind them - to worship and love a holy God - still apply. The Jewish Christians often accused the Gentile Christians of violating the ceremonial law.

***Civil law :*** This type of law dictated Israel's daily living (see Deuteronomy 24:10-11, for example). Because modern society and culture are so radically different, some of these guidelines cannot be followed specifically. But the principles behind the commands should guide our conduct. At times, Paul asked Gentile Christians to follow some of these laws, not because they had to, but in order to promote unity.

***Moral law :*** This sort of law is the direct command of God - for example, the Ten Commandments (Exodus 20:1-17). It requires strict obedience. It reveals the nature and will of God, and it still applies to us today. We are to obey this moral law not to obtain salvation, but to live in ways pleasing to God.

Shalom Leather Works &
SOUND SYSTEMS
● COLLEGE BAGS ● SCHOOL BAGS
●TRAVEL BAGS ● LAPTOP BAGS
● CONFERENCE BAGS
● EXECUTIVE BAGS
● BIBLE COVER ● PASTOR BAGS
● COMPLIMENTARY BAGS
WE MANUFACTURE
ALL KINDS OF BAGS
M.TIMOTHY,
PLOT NO: 6 BEHIND SBH, P.M.PALEM, VSP -530041
PH:9885953227

సత్య స్నేహ మ్యారేజి బ్యూరో

ఎస్.ఎఫ్.ఎ. 1-223, ఎస్.ఆర్.ఎమ్.టి.
ఎదురుగా, ఆటోనగర్, బి.హెచ్.పి.వి.,
విశాఖపట్నం -12
email : satyanarayana.ndv@gmail.com

ఫోన్స్ : 9948810378 9493417868

The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10
St. Luke's School of Nursing Estd.1988
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)
Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A Pass in (10+2/ Inter / V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)

St. Luke's College of Nursing (female)
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)
Smt. Vijaya Luke College of Nursing male & female
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)
Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2/ Inter (with Physics, Chemistry and Biology as optional subjects) or Inter Vocational Nursing with 45% in (PCBE)
Age : 17-35 years
St. Luke's MPHW (F) Training Center
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.Hyd.)
Course offered: MPHW (F)
Duration :18 Months
Eligibility : A pass in 10th Class
Age :17-35 years
(candidate should be medically fit)
Practical training at all Govt. and Corporate Hospitals at Visakhapatnam
At The Lab Students engrossed in practical training

Years of Nursing Excellence 1988 20 2008
Lukes
GOD'S OWN PEOPLE

St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-2565364, Fax: 0891-6616414,
Cell: 99483 41499, 99483 41496
web: stlukes.ac.in Email: preethumluke@hotmail.com
Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com

SUBHAVAARTHA TELEVISION & GOD
ఛానళ్లు ఇప్పుడు
Airtel DIGITAL TV లో...
G.K. ELECTRONICS
Beside B.V.K. College, Visakhapatnam
Ph : 9849215132, 0891-2559508



# చాకిరేవు



# సహవాసము ఎవరితో ? ①



-ఎడిటర్

*ప్రియులారా !*

నేటి దినాల్లో కొందరు క్రైస్తవ విశ్వాసులు ఒకరికొకరు ఎదురైతే వారు మాట్లాడే మొదటి మాట 'బ్రదరూ ఆదివారము మీరే చర్చికి వెళ్తున్నారు?' ఈ ప్రశ్నకు అవతలివారు మేము ఫలానా సహవాసమునకు వెళ్తున్నాము అని బదులిస్తారు. ఫలానా అని నేను వ్రాయుటకు కారణం ఎవరి పేరు వ్రాసినా వారిని ఎత్తిచూపించి నట్లవుతుంది. అందువలవ పేరు వ్రాయలేదు గమనించగలరు. ఎందుకంటే ఇది విశ్వాసులందరికి బాగుగా తెలిసిన విషయమే ! అటువంటి వారి కోసమే ఈ వివరణ. చదివి బలపడి ప్రభువులో అనగా వాక్యంలో ఎదగండి. అప్పుడు మీరు దేవుని సహవాసము చేయువారమని కచ్చితంగా చెప్పగలరని నా నమ్మకం. భూమిపై మన బ్రతుకుకాలంలో మనందరి సహవాసం ఎవరితో అని బైబిలునందు చూసి గ్రహించుకుందాము.

**★ మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను వున్నది.**

పై దేవుని మాట మీరు చదివి గ్రహించారనే నమ్ముతున్నాను. దేవుని మాటలకు వ్యతిరేకంగా మాట్లాడుట మనకు న్యాయమా? అలోచించండి . మీరలా మాట్లాడితే మీకు తెలియకుండానే వాక్యవ్యతిరేకులై దేవుని ఉగ్రతకు పాత్రులవగలరు జాగ్రత్త సుమా! ఇంతవరకు మీరు తెలియక అలా 'వారి' సహవాసమని, 'వీరి' సహవాసమని వ్యక్తుల పేర్లు చెప్పినవారుగా ఉంటే ఇది చదివిన తరువాతైనా మారాలి. ఎల్లప్పుడు ఉన్నవాడైన పరలోకపు తండ్రి మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు సహవాసులమని చెప్పుకొనుటకు మీరు ఇష్టపడి సిద్దపడాలి. మానవులెంతటివారైననూ మరణానికి పాత్రులే! అటువంటి మరణపాత్రులైన, అస్థిరమైన, యాత్రికులైన మానవ సహవాసకులమని మనము చెప్పుకొనుట ఎవరికీ తగదు. ఈ విషయమై భవిష్యద్ జ్ఞానము గల దేవుడు మనపై గల తన అపారప్రేమను కనబరిచి, రక్షించుకొని తన చెంతకు మనలను చేర్చుకొనుటకు వ్రాయించిన మరొకవచనం...


**★ మన ప్రభువైన యేసుక్రీస్తను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు**

మనందరమును యేసుక్రీస్తు సహవాసము గలవారమని లేఖనాలు చెప్తుంటే అనేకులు అవి గ్రహించక 'వారి' పేరు, 'వీరి' పేరు చెప్పుకుంటూ 'ఆ సహవాసము', ఈ సహవాసము అని చెప్పుట బైబిలుకు (యేసుక్రీస్తు) కు వ్యతిరేకము కాదంటారా ? ఆలోచించండి. ఎందుకంటే పౌలు కొరింథీయులకు పరిశుద్ధాత్మ సహాయంతో తన మొదటి పత్రిక వ్రాస్తూ...

**★ మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు నేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫావాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము.**

అపొస్తులుడైన పౌలు యేసుక్రీస్తు దర్శనం పొంది ప్రత్యేకంగా అన్యులకు సువార్త అందించుటకు ప్రభువుచే ఏర్పరచబడి , అందరి కంటే కడపటి వాడైననూ శిష్యులందరి కంటే ఎక్కువ ప్రాశస్త్యం పొందినవాడని గ్రహించగలం.

# యేసుకి వీరూ సాక్ష్యులే!



బ్రదర్ నక్కా రమణ, వెంకటరత్నం దంపతులు

**అ**నకాపల్లి దరి దర్జీనగర్ కోలని బ్రదర్ నక్కా రమణ సిస్టర్ వెంకటరత్నం దంపతుల నివాస ప్రాంతం. కాపు కుటుంబం నుండి దేవుని కుటుంబంలోనికి నేటికి ఐదు సంవత్సరాల క్రిందట మారారు. బాప్తిస్మం పొంది నేటికి ఐదు సంవత్సరాలు అయ్యాయని ఆ దంపతులు క్రైస్తవనాడుకు చెప్పారు. తాము బాప్తిస్మం పొందిన రోజున ఈ ప్రాంతంలో కూటమిని ఏర్పాటు చేసి సువార్త ప్రకటిస్తున్నామన్నారు. వీలున్నంత మట్టుకు ప్రతి దినం ప్రభువును ప్రకటించుటలో తాము ఆనందిస్తుంటామని చెప్పారు. తమ ఇంటిలోనే ఓ గదిని ప్రభువు ఆరాధనకు కేటాయించామని చెప్పారు. ఆ గదిలో తామైనా, బంధువులైనా పడుకునేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడుట లేదన్నారు. ప్రార్థనలకు మాత్రమే తామాగదిని వాడతామని అందునుబట్టి తామెంతో సంతోషిస్తుంటామని వినమ్రంగా చెప్పారు. సేవకు సహకారంగా ఉండుట దేవుడు తమకిచ్చిన బాగ్యమన్నారు.సేవకు తాము మరింత సహకరించేట్లు తమ కోసం ప్రార్థించమన్నారు. *(సంపూర్ణ సాక్ష్యం తదుపరి సంచికల్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. పాఠకులు వీరి కోసం , వీరిలాంటి వారి కోసం ప్రార్థించాలని కోరుతున్నాం.)*

# 6-14 ఏళ్ల వరకు బాలలకు నిర్బంధ విద్య

**దే**శంలో బాలలందరకి విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం చేసింది. అందుకు సంబంధించి దేశ ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రసంగించారు. చట్టం సంపూర్ణంగా అమలైతే దేశ బాలలందరు చదువుకొనే అవకాశం ఉంటుంది. ఆర్థిక స్థితిగతులు బాలల చదువుకికి అడ్డురావు. అప్పుడు అక్షరాస్యతా శాతం తప్పక పెరుగుతుంది. దేశం పురోభివృద్ధికి కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించువారే ఎక్కువ.

Rokkam Raju

SHARON SERVICES

(REPUTED CHRISTIAN)

DESIGNERS & PRINTERS

HYDERABAD

CALL : 9247859435, 9705211609

**మనము నెమ్మదిగాను, సుఖముగాను బ్రతుక నిమిత్తము మనుష్యులందరికొరకును, రాజుల కొరకును, అధికారుల కొరకును ప్రార్థనలు చేయవలెనని హెచ్చరించుచున్నాను. 1తిమోతి 2:1-2**

# ప్రపంచ ప్రార్థనా దినం

(పెంతెకోస్తు పండుగ దినం)



**23 మే, 2010 (ఆదివారము)**

**ఆర్.కె.బీచ్ దగ్గర**

**సాయంత్రం గం|| 6:00 ల నుండి**

**గం|| 9:00 లవరకు**

**గాజువాక, పెందుర్తి, మధురవాడ, గోపాలపట్నం, ఆరిలోవ, స్టీల్‌ప్లాంట్ మరియు కొత్తవలస ఈ స్థలములలో కూడా ప్రార్థన నిర్వహించబడును**

| స్టేట్ కో- ఆర్డినేటర్ | సిటీ కో- ఆర్డినేటర్ |
|---|---|
| రెవ.డా.ఎమ్.ఎ.పాల్ | రెవ.డా.ఎన్. కృపారావు |

30వ వార్షికోత్సవం సందర్భంగా
ఓఫీర్ మినిస్ట్రీస్‌వారు నిర్వహించు

# సర్వసత్య మహాసభలు

స్థలం
రమ్యా గ్రౌండ్స్
కె.పి.హెచ్.బి. కాలని, కూకట్‌పల్లి హైదరాబాద్

2010
ఏప్రిల్ 29,30
మరియు మే 1,2 తేదీల్లో

ప్రతి రోజు ఉ॥ 10 గం॥లకు
బైబిల్ తరగతులు

ప్రతి రోజు సా॥ 6 గం॥లకు
బహిరంగ సభ



వాక్యోపదేశకులు:
అపో॥ అద్దంకి రంజిత్ ఓఫీర్ గారు

వివరాలకు: 9948203134, 9908773008, 8106565905

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య



దైవజనులు
శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'
'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?
ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'
రోమా 10:14

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

నిర్వహించు కోర్సు: 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

అర్హతలు :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు


వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

భోజనము, వసతి : ఉచితం; బోధనా భాష : తెలుగు

స్త్రీలకు ప్రత్యేక వసతి

ప్రత్యేకతలు
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

ఏప్రియల్ 12 నుండి మే 21 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.




అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది :
2010 జూన్ 10



వివరములకు :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్: 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847

ఉప్పాడ, కాకినాడలలో వాక్య పరిచర్య చేసిన

# బ్రదర్ తాజుద్దీన్ మసీహా







ఉప్పాడ, తూ.గో. జిల్లా: బేతేల్ బాప్టిస్ట్ చర్చి అధినేత రెవ.ఎస్.డి. ప్రసన్నకుమార్ సువార్త సభలు జరిపారు. విశాఖలో ప్రముఖ ప్రసంగీకులైన బ్రదర్ తాజుద్దీన్ మసీహా ఆ సభలకు ఆహ్వానించ బడ్డారు. మూడు రోజుల సభలు ఘనంగా జరిగాయి.




కాకినాడ ఎ.పి.ఎస్.పి. కాలనీ నజరీన్ క్రైస్ చర్చిలో ఈస్టర్ ఆదివారం నాడు బ్రదర్ తాజుద్దీన్ మసీహా ప్రసంగానికి ఆహ్వానించబడ్డారు. స్థానిక కాపరి రెవ.జి.డి. ప్రసన్న కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానంతరం ప్రేమవిందు ఏర్పాటు చేసారు. సంఘస్థులందరూ నాటి కార్యక్రమంలో సంతోషంతో పాలుపంచుకున్నారు.





బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# వెలుగు ①



**★ ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను.**

మానవ జీవన విధానంలో వెలుగుకున్న ప్రాముఖ్యత మరిదేనికి ఉన్నట్లు కన్పించకపోవుట ఆలోచిస్తే ఆశ్చర్యమే! ఎవర్నైనా పొగడాలంటే ఎందరో వారిని చూచి ఒక వెలుగు వెలిగిపోతున్నాడని చెప్తుంటారు. అలాగుననే ధనవుంతులనైనా, నాయుకులనైనా ఆవిధంగానే సంభోదించుటలేక కితాబిచ్చుట చూస్తుంటాం. పగలు లోకంలో వెలుగుంటుంది. దానివల్ల మనమనేక పనుల్ని చేసుకోగలుగుతున్నాం. విద్యుత్తు, బల్బులు మానవులకు అందుబాటులోకొచ్చిన తర్వాత మానవ జీవన విధానమే పూర్తిగా మారిపోయిందనుట మన మెరుగుదుము. వెలుగు వల్ల మనం పొందే ఉపయోగాలకు అంతే లేదు. ఇంతవరకు లోకానికి సంబంధించిన వెలుగును గురించి చదివారు. ఇదంతా మీకు తెలిసిందే. అయినా ఒకసారి మనం చేసుకొనుటకు ఉపోద్ఘాతంగా వ్రాసాను. వెలుగును ఇచ్చే వస్తువులు ఏవైనా అవి మన కోసం చేయబడినవై మనకు వెలుగిచ్చేవిగా కనబడ్తున్నాయి. తద్విరుద్ధంగా బైబిల్లో కన్పడుతుంది. అదెలాగంటే దేవుడు "మనమే" వెలుగని బైబిల్లో వ్రాయించింది చదువగలం. అందువల్లే దేవుడు మన వెలుగుని ప్రకాశింపనియ్యమంటున్నారు. ప్రభువైన యేసుక్రీస్తు <u>నేను లోకమునకు "వెలుగుగా" వచ్చియున్నానని</u> చెప్పారు. మనం చేసుకున్న వస్తువుల ద్వారా పొందే వెలుగే వెలుగు అనుకుంటున్న మానవాళికి నేనే వెలుగును అని చెప్పిన మన ప్రభువైన యేసు మాట ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు. బైబిలు ద్వారా దేవుడు మనయెడల కలిగియున్న తన ఉద్దేశ్యాలను లేఖనాల వెలుగులో పరిశోధిస్తూ ముందుకు సాగుదాం... మనబ్రతుకుల్లో అన్వయించుకుందాం!

నేటికి సుమారు 2వేల సంవత్సరాలు అవుతున్ననూ యేసు బోధించిన బోధనలు అనేక మందిని వెలిగిస్తున్నాయి. అప్పటి వరకు తమ బ్రతుకుల్లో కనబర్చిన అనేక "చీకటి" కార్యకలాపాలను యేసు బోధనల వల్ల విడిచి పెట్టినట్లు ఎందరో క్రైస్తవులు సాక్ష్యాలు చెప్తుంటారు. తమ బ్రతుకుల్లో ఆయా సాక్ష్యాలకు ఋజువులను కనబరుస్తుంటారు. చెడు అందుకు దేవునికి స్తోత్రము. పైనున్న లేఖనాన్ని బట్టి దేవునిని గూర్చి బైబిలు వాక్యముల ద్వారా ఎంత ఎరిగితే అంత వెలుగు మనకు కలుగుతుందని ఎవరైనా గ్రహించాలి. తద్వారా మాత్రమే మనం అనుదినం మన బ్రతుకుల్లో వెలుగును నింపుకుంటూ ప్రకాశించగలమని గుర్తించాలి. లేనియెడల మనం చీకటిలోనే ఉండిపోయి గుర్తింపులేని వారంగా మిగిలిపోతామని భయము కలిగియుండుట అవశ్యం.

యేసుక్రీస్తు వెలుగని మనము బైబిలును బట్టి నమ్ముతున్నాం. ఇతరులు నమ్ముటెలా? ఆలోచించండి. దేన్నైనా నమ్మాలంటే దాని గూర్చి సాక్ష్యమిచ్చు వారుండాలి. లేకపోతే కొంత అపనమ్మకం చోటుచేసుకుంటుంది. ఎవరైనా తనను గూర్చి తను చెప్పుకొను గొప్ప సాక్ష్యాన్ని ఇతరులెవరూ అంగీకరించాలని కోరుట తగదు. ఇతరులు ఆ సాక్ష్యాన్ని అంగీకరించుట, అంగీకరించకపోవుట అది వారిష్టం. అంగీకరించమని బలవంత పెట్టలేం కూడా. భవిష్యత్తునూ, మానవ మనుగడనూ ఎరిగిన దేవుడు ప్రతిదానికి ఒక సాక్ష్యం ఉంచినట్లు బైబిల్లో స్పష్టంగా చూడగలం.



# <u>రెవ.</u> <u>డా.</u> <u>బ్రదర్</u> పి. సతీష్ కుమార్

**ఈ బిరుదులు వింతగా కన్పడుట్లేదూ!**

**హైద్రాబాద్‌లోనున్న కల్వరి టెంపుల్ అధినేత పి. సతీష్ కుమార్ పేరుకు ముందున్న బిరుదులను చూసి అనేక మంది క్రైస్తవులు తమ ఆశ్చర్యాన్ని వ్యక్త పరుస్తున్నారు. సేవాభావంగల కొందరు క్రైస్తవులు కించిత్ విచారాన్ని వ్యక్తపరుస్తున్నారు. పేరు ప్రఖ్యాతులు పెరుగుతున్న కొలది లోకాశల్లో, జీవపు డంబాల్లో పడిపోవుట అనేకుల్లో చూస్తున్నామని అందుకు సతీష్ కుమార్ భిన్నంకాదని తామిప్పుడు గ్రహిస్తున్నామని మరి కొందరు క్రైస్తవులు క్రైస్తవనాడుతో తమ భావాలను పంచుకున్నారు. ఇటువంటి వాటికి సంబంధించిన వివరణలు వ్రాయాలంటే క్రైస్తవనాడుకే చెల్లు అన్న అభిప్రాయంగల అనేక మంది కోరికపై బైబిలు ప్రకారం వివరించుటకు సంకల్పించాం.**

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ కంప్యూటర్‌తో పని చేసుకుంటున్న వారి కనురెప్పలు నిమిషానికి ఏడు సార్లు కొట్టుకుంటాయి. మామూలుగా అయితే ఇంతకంటే ఎక్కువ సార్లు కొట్టుకుంటాయి.

❖ నిజంగా మనం చూసేది కళ్లతో కాదు, మెదడుతో. కళ్లు మెదడుకు కెమెరాలాంటివి.

❖ మానవ శరీరంలో అతి వేగంగా కదిలే కండరాలు కనురెప్పలు. ఒక్క సెకనులో ఐదుసార్లు కదిలిస్తాం వాటిని. ఒకరోజులో సుమారు, 15000సార్లు కొట్టుకుంటాయిట! అమ్మాయిలకైతే ఇక అంతకంటే ఎక్కువసార్లే కొట్టుకుంటాయట. ఎందుకో మరి!

❖ లియొనార్డో డావిన్సీ రాయడానికి ఒక చేతిని, బొమ్మగీయడానికి ఇంకో చేతిని ఉపయోగించేవాడు.





❖ కత్తెరను కనిపెట్టింది ఎవరోతెలుసా? ఇంకెవరు లియోనార్డో డావెన్సీయే.


❖ 1907నూతన సంవత్సరం రోజున అమెరికా ఇరవై ఆరోఅధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ స్వయంగా 8,513 మందితో కరచాలనం చేసి శుభాకాంక్షలు చెప్పారు.

❖ ప్రపంచంలో 70 లక్ష మందికి పైగా కోటీశ్వరు లున్నారు.....ట!




❖ గడచిన నాలుగు వేల సంవత్సరాల్లో ఒక్క కొత్త జంతువును కూడా మనిషి మచ్చిక చేసుకొలేకపోయాడు.

❖ కోకాకోలా వాడకం అన్ని దేశాల్లో కన్నా ఐస్‌లాండ్‌లో ఎక్కువగా ఉంటుంది.




❖ ప్రపంచంలో అత్యంత ఆరోగ్యవంతులైన పదిమందిలో ఎలిజబెత్‌రాణి 2 కూడా ఒకరు.



❖ టైటానిక్ నౌక ఐస్‌బర్గ్‌ను ఢీకొనేటప్పుడు 22 నాట్స్ వేగంతో ప్రయాణిస్తున్నదట. నాట్ అంటే సముద్రపు మైళు. ఒక నాట్ 6080 అడుగుల దూరం ఉంటుంది.

❖ గుర్రానికి మనిషి కంటే 18 ఎముకలు ఎక్కువగా ఉంటాయి.



❖ నిమిషానికి నలభై మంది కుక్క కాటు వలన ఆస్పత్రి పాలవుతున్నారట.





❖ 1687 కంటే ముందు తయారు చేసిన వాచీలలో ఒకే ముల్లు ఉండేది. అది గంటలను మాత్రమే చూపించేది.

RNI APTEL / 2006 / 17980

★ సత్యవర్తనులు ఆయనకిష్టులు



## క్రైస్తవులకో విజ్ఞప్తి

క్రైస్తవ లోకంలో అనేక పత్రికలు ఇప్పటి వరకు ఉద్భవించాయి. అందు అనేకం కాల గర్భంలో కలిసిపోయాయి. అందుకు కారణం అనేక విధాలుగా అన్పించినా లేక కన్పించినా అయా పత్రికలు నడిపిన వారు తమ సాక్ష్యాలను పొగొట్టుకొనుటయే అసలు కారణంగా భావించాలి. పత్రికా పరిచర్య అన్నది ఎంతో కష్టతరం, క్లిష్టతరం. క్రైస్తవనాడు రాకమునుపు ఉన్న కొన్ని పత్రికలు క్రైస్తవులకు నమ్మకం కల్గించలేక పోయాయనుట యదార్థం. క్రైస్తవనాడుకు మునుపు ఉన్న క్రైస్తవ పేపర్లు భారత ప్రభుత్వ ఆమోదం పొందకుండానే మొదలు పెట్టి దొరికినకాడకి దొరికినంత దండుకున్నారని ఎందరో క్రైస్తవులే మాకు సాక్ష్యమిచ్చారు. ఇది క్రైస్తవులకెంత మాత్రం తగదు. అలా దండుకున్న వారు అసలు క్రైస్తవులే కాదు. అలాంటి పరిస్థితుల్లో క్రైస్తవ పేపర్లలో ఓ నూతన వరవడిని సృష్టించింది క్రైస్తవనాడు. ఆంధ్రరాష్ట్రావతరణం జరిగినప్పటినుండి ఇప్పటి వరకు చూస్తే... ప్రభుత్వ ఆమోదం పొంది ఉత్తరాంధ్ర జిల్లాలనుండి నడుస్తున్న ఏకైక పక్షపత్రికగా క్రైస్తవనాడు నమోదైంది. మా కుటుంబానికి అట్టి ఘనతనిచ్చిన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాం. అందుకు దేవునికి స్తోత్రం.

గమనించండి! గ్రహించండి!! మా కొరకు ప్రార్థించండి!!!

**క్రైస్తవనాడు మిమ్మల్ని కోరేదేంటి?** (వచ్చేసంచికలో...)


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — క్షమాబుద్ధి

ఒక జమిందారుకి ఒక మనిషి 3 కోట్ల 60 లక్షల రూపాయలు బాకీ పడ్డాడు. ఇంత పెద్ద బాకీని అతను తీర్చడం అసాధ్యం. ఇది తీరాలంటే, దీనిని రద్దు చెయ్యవలసినదేగాని, తీర్చడం జరగదు. ఋణస్థుడు తనని క్షమించమని కోరడము వలన అతనికి బాకీ రద్దు చేసాడు. క్షమించబడిన ఈ వ్యక్తి తనకు 4 లక్షలు మాత్రమే బాకీ ఉన్నవాడి వద్దకు వెళ్లాడు. అతను ఆ బాకీ తీర్చలేనని ఒప్పుకున్నాడు కానీ, క్షమించబడిన ఆ వ్యక్తి తనను బాకీ ఉన్న వాడిని క్షమించకుండా జైలుకు అప్పగించాడు. అప్పుడు జమిందారు క్షమించబడిన వ్యక్తిని పిలిపించి, "నీవు నన్ను వేడుకొంటివి గనుక... క్షమించితిని..... నీవును కరుణింపవలసి యుండెను కదా" అని అన్నాడు. తనకు అచ్చియున్న దంతయు చెల్లించు వరకు బాధ పరచువారికి వానినప్పగించాడు.

నీతి : మనం ఇతరుల పాపాలను క్షమిస్తేనే దేవుడు మన పాపాలను క్షమిస్తాడు.

ఇది బైబిలులో భాగమైన కొత్త నిబంధనలో సంకలనము చేయబడిన మత్తయి అనే యేసు శిష్యుడు వ్రాసిన పుస్తకంలో 23వ అధ్యాయంలో ఉటంకించబడింది. ఇది యేసు చెప్పిన ఉదంతం. ఇంకా చాలా వివరాలు ఉన్నాయి. యేసు క్రీస్తు జీవిత చరిత్ర కూడా ఉంది. చదవాలనుకుంటే మాకు వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం. చదివి మంచిని జీర్ణించుకొండి. క్షమాబుద్ధి పెంచుకోండి.

**నిరీక్షణ**


ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,
సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


## కల్వరి చర్చిలో ప్రభురాత్రి సంస్కారం


కాపరి రెవ.డా.కె. డేవిడ్ విక్టర్

*అల్లిపురం, విశాఖపట్నం:* ప్రతీయేటా ఆనవాయితీగా జరిగే ప్రభురాత్రి సంస్కారం ఈ యేటా ఘనంగా జరిగింది. సంఘస్థులందరూ పాల్గొని రొట్టి, రసం తీసుకున్నారు. గుడ్‌ఫ్రైడేకి ముందు రోజు రాత్రి ఇలా చేస్తామని సంఘసభ్యులు తెలిపారు. సంఘ కాపరి రెవ.డా.కె. డేవిడ్ విక్టర్ ప్రసంగించారు. సంఘ పెద్దలు పి.సాదు సుందర్ సింగ్, మ్యాత్యూ పీటర్ తదితర పెద్దలు పాల్గొన్నారు.


ప్రభురాత్రి సంస్కారంలో పాల్గొన్న విశ్వాసులు






★ దొంగత్రాసు యెహోవాకు హేయము సరియైనగుండు ఆయన కిష్టము

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20